www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 27 జనవరి 2023

5

కోనసీమ

అంబేద్కర్ విగ్రహానికి వినతి

వినతిపత్రం ఇస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

దేశవ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న తరుణంలో సిఎం జగన్ జిఒ నెం.1 ప్రవేశపెట్టి రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాలరాస్తున్నారంటూ గురువారం టిడిపి నాయకులు నిరసన తెలిపారు. స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను హరిస్తున్న సిఎం జగన్ కు మంచి బుద్ధి ప్రసాదించాలంటూ ఉప్పలగుప్తం బాలయోగి పార్కులో అంబేద్కర్ విగ్రహానికి టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ ఆధ్వర్యంలో నాయకులు వినతి పత్రం సమర్పించారు. అసెంబ్లీ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గొలకోటి చిన్న, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్రం

- పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు
- వేడుకల్లో పలు సంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన
- పలువురికి బహుమతుల అందజేత

ప్రజాశక్తి-యంత్రాంగం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. గణతంత్ర వేడుకల్లో ప్రముఖులు పాల్గొన్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

అమలాపురం స్థానిక జిఎంసి బాలయోగి క్రీడా ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా యంత్రం ఘనంగా నిర్వహించింది. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తొలుత బాలయోగి క్రీడా ప్రాంగణం నందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీస్, ఎన్‌సిసి క్యాడెట్ల కవాతు గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. కోనసీమలో ప్రబల తీర్థ కళలకు చెందిన ప్రదర్శనలు ఢిల్లీలో రిపబ్లిక్ డే వేడుకల్లో ప్రదర్శించడం జిల్లాకు గర్వకారణమని కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. 10 ప్రభుత్వ శాఖలకు సంబంధించి శకటాలను ప్రదర్శించగా శకటాల ప్రదర్శనలో గృహ నిర్మాణ సంస్థ ప్రథమ, జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ ద్వితీయ, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ శకటం తృతీయ స్థానంలో నిలిచాయన్నారు. సంస్కృతిక కార్యక్రమాలలో ఆదిత్య స్కూల్ అమలాపురం మొదటి స్థానంలో నిలిచి రూ.30 వేల నగదు బహుమతిని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల సూర్య నగర్ విద్యార్థులు రెండో స్థానంలో నిలిచి రూ.20వేల నగదు బహుమతి, జెడ్‌పి ఉన్నత పాఠశాల చింతలంక విద్యార్థులు మూడో స్థానంలో రూ.10 వేల నగదు బహుమతిని గెలుచుకున్నారన్నారు సంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న పాఠశాలలకు రూ.5వేల ప్రోత్సాహక నగదు బహుమతులను అందించామన్నారు. మల్ల కంభం ప్రదర్శించిన జెడ్‌పిహెచ్‌ఎస్ విశ్వేశ్వ రాయపురం విద్యార్థుల ప్రతిభను గుర్తించి జిల్లా కలెక్టర్ రూ.10వేల నగదు బహుమతిని జిల్లా కలెక్టర్ అందించారు. ప్రముఖ క్రీడాకారుడు రంకిరెడ్డి సాయిరాజ్ సాత్విక్‌ను గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రత్యేకంగా సన్మానించారు. కార్యక్రమంలో మంత్రి విశ్వరూప్, ఎంపీ చింతా అనురాధ, జెసి ధ్యానచంద్ర జిల్లా ఎస్‌పి సిహెచ్.సుధీర్ కుమార్ రెడ్డి, అదనపు ఎస్‌పి కె.లతా మాధురి తదితరులు పాల్గొన్నారు. **మండపేట** స్థానిక మున్సిపల్, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, తాపేశ్వరం గ్రామంలోని పంచాయతీ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఛైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, సర్పంచ్ వాసంశెట్టి రాజేశ్వరి శ్రీను, కమిషనర్ టి. రాంకుమార్, మండల అభివృద్ధి అధికారి ఐదం రాజు, విద్యా దాత పోలిశెట్టి మల్లిబాబు తదితరులు జాతీయ జెండాను ఆవిష్కరించారు కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. గణతంత్ర వేడుకలను మండపేట రూరల్ పోలీస్ స్టేషన్ లో వేడుకల్లో ఎస్ఐ బళ్ల శివ కృష్ణ పాల్గొన్నారు. ఇప్పన పాడు లోని రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద రూరల్ ఎస్ఐ శివ కృష్ణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. **ఆలమూరు** గణతంత్ర వేడుకల్లో భాగంగా స్థానిక కోర్టు ఆవరణలో సివిల్ కోర్టు జడ్జి దీప దైవ కప జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు తోరాటి సీతామహాలక్ష్మి, ఎంపీడీవో జాన్ లింకన్ ఆధ్వర్యంలోనూ, స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ ఎస్.శివప్రసాద్ ఆధ్వర్యంలోనూ, పంచాయతీలు, పాఠశాలల వద్ద పతాక ఆవిష్కరణలు నిర్వహించారు. చెముడులంక 'నేతాజీ' స్కూల్‌లో జరిగిన గణతంత్ర వేడుకలు కరస్పాండెంట్ యేరుబండి శ్రీనివాసు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. **కపిలేశ్వరపురం** స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిడిఒ ఎం.రామకష్ణారెడ్డి, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ కె. సూర్యారావు , ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిడిపిఒ ఎ. గజలక్ష్మి, పంచాయతీ కార్యాలయాల వద్ద ఆయా గ్రామాల కార్యదర్శులు, పాఠశాలలు వద్ద ఎంఇఒ తాతారావు, పాఠశాలల హెచ్‌ఎంలు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి మేడిశెట్టి సత్య వేణి, జెడ్‌పిటిసి సభ్యుడు పుట్ట పూడి వీర వెంకట సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. **కాట్రేనికోన** ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిడిఒ కామేశ్వరరావు, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ మృత్యుంజయరావు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ శ్రీనివాస్, ఆయా పంచాయతీ కార్యాలయలు వద్ద కార్యదర్శులు, పాఠశాలలు వద్ద హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు నేల కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్** బండారులంకలోని జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని హెచ్‌ఎం యు.శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పిఎంసి ఛైర్మన్ పెదపూడి బాబూరావు, సర్పంచ్ పెనుమాల సునీత, స్థల దాతలు బాసిన శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిడిఒ కారుపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎంపిపి కె.వనజకుమారి, తహశీల్దార్ కార్యాలయము వద్ద తహశీల్దార్ నాగలక్ష్మమ్మ, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ జానీ బాషా, పంచాయతీల వద్ద, వివిధ స్కూళ్లలో సర్పంచ్‌లు, పిఎంసి ఛైర్మన్ల ఆధ్వర్యంలో పతాకావిష్కరణలు నిర్వహించారు. **అంబాజీపేట** గంగలకుర్రు అగ్రహారం హైస్కూల్ నందు హెచ్‌ఎం ఎమ్.వి.సుబ్బారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం 150 అడుగుల జాతీయ పతాకంతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి డి.వెంకటేశ్వరరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి లు, తహశీల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటీ తహశీల్దార్ నాగ పద్మ లక్ష్మి , పి.గన్నవరం సర్కిల్ కార్యాలయం వద్ద సిఐ ప్రశాంత్ కుమార్, ఎస్ఐ చైతన్య కుమార్‌లు జాతీయ జెండాలను ఎగురవేశారు. **రామచంద్రపురం** రిపబ్లిక్ డేను పురస్కరించుకుని రామచంద్రపురం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి అంబటి భవాని ఎంపిడిఒ కీర్తి స్పందన ఆధ్వర్యంలో, తహశీల్దార్ కార్యాలయం వద్ద తేజశ్వరరావు, మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో, జాతీయ జెండా ఎగురవేశారు. కె. గంగవరం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి పంపన నాగమణి, ఎంపిడిఒ ఎన్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో, తహశీల్దార్ కార్యాలయం వద్ద వైద్యనాథ్ శర్మ జాతీయ జెండా ఎగురవేశారు. మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు జరిగాయి. **ఉప్పలగుప్తం** తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ జె. వెంకటేశ్వరి, ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిడిఒ, కెఎస్.గౌరీ కుమారి, ఆయా ప్రభుత్వ కార్యాలయాలు వద్ద ఆయా శాఖల అధికారులు, పాఠశాలల్లో హెచ్‌ఎంలు జాతీయ జెండాలను ఎగురవేశారు. **కొత్తపేట** ఆవి డిగ్రామంలో పిహెచ్‌సి వద్ద గణతంత్ర వేడుకల్లో కొత్తపేట ఎంపిపి, ఆస్పత్రి అబివృద్ధి కమిటీ ఛైర్మన్ మార్గన గంగాధర్ పాల్గొని జెండా ఆవిష్కరించారు.

అమలాపురంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న మంత్రి విశ్వరూప్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్‌పి సుధీర్‌కుమార్‌రెడ్డి తదితరులు

గంగలకుర్రు అగ్రహారంలో 150 అడుగుల జాతీయ పతాకంతో ర్యాలి

అమలాపురంలో జరిగిన రిపబ్లిక్ వేడుకల్లో పోలీసుల కవాతు

గణతంత్ర వేడుకల్లో మాట్లాడుతున్న మండపేట ఛైర్‌పర్సన్ రాణి

వేడుకల్లో పాల్గొన్న రామచంద్రపురం ఎంపిపి భవాని

బాధితునికి ఆర్థిక సాయం అందజేస్తున్న దాతలు

సత్యసాగర్‌కు రూ.3.93 లక్షల సాయం

ప్రజాశక్తి -కొత్తపేట

ఇటీవల సంక్రాంతి ఉత్సవాల్లో గాయపడ్డ కొత్తపేట సంతోష్ నగర్ కు చెందిన సత్యసాగర్ కు పలువురు దాతలు గురువారం 3.93 లక్షల సాయం అందజేశారు. అమలాపురం సాయి సంజీవిని ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. సౌది రియాద్ దేశానికి సంబంధించి తెలుగు పీపుల్ హెల్ప్ సంఘ సభ్యులు తాటికాయల మురారి, స్వర్ణ తిరుపతి స్వామి ఆధ్వర్యంలో 2 లక్షల 50 వేలు, పేపకాయల సత్యనారాయణ కుటుంబం రూ.1 లక్ష, చోడపనీడి శిరీష భాస్కరరావు రూ.33 వేలు, కొత్తపేటకు చెందిన మట్టపర్తి శాంతకుమారి సత్యనారాయణ లు రూ. 10వేలు బాధితునికి అందజేశారు. కార్యక్రమంలో విళ్ళ మారుతీ ప్రసాద్, పేపకాయల సుబ్బారావు, మట్టపర్తి జితేంద్ర, చోడపనీడి బాబు, చోడపనీడి రామకష్ణ, పేపకాయల సతీష్, చోడపనీడి మందరాజు, కె.కృష్ణ, రాంబాల కిరణ్, పెద్దిరెడ్డి కాళీ,తదితరులు ఉన్నారు.

హామీల అమలు కోసం కదం తొక్కిన రైతులు

జయప్రదమైన రైతుల ట్రాక్టర్ ర్యాలీ

ప్రజాశక్తి-అమలాపురం

రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ గురువారం దేశ వ్యాప్తంగా చేపట్టిన ట్రాక్టర్ల ర్యాలీని జయప్రదమైంది. రైతుసంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో గురువారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం టిటిడి కళ్యాణ మంటపం నుంచి కలెక్టరేట్ వరకు ట్రాక్టర్ ర్యాలీ సాగింది. ర్యాలీని ఉద్దేశించి రైతుసంఘాల సమన్వయ సమితి చైర్మన్ యాళ్ళ బ్రహ్మానందం, రైతుపరిరక్షణ సమితి కన్వీనర్ కె.సత్తిబాబు కోకన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు కోనసీమరైతు పరిరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి అయితాబత్తుల ఉమామహేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ అమలాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి అయితాబత్తుల సుభాషిణి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పీతల రామచంద్రరావు తదితరులు మాట్లాడుతూ రైతుల నల్ల చట్టాలు రద్దు చేయాలని, సంవత్సర కాలం పాటు జరిగినటువంటి రైతు ఉద్యమంలో కేంద్రం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాని ఏడాది దాటినా తరువాత ఇప్పటికీ కేంద్రం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. పెండింగ్లో ఉన్న హామీలను పరిష్కరించడానికి తక్షణం నిర్దిష్ట చర్యలు తీసుకోవాలనీ రైతు సంఘం డిమాండ్ చేశారు. కనీస మద్దతు ధర కేంద్రం ప్రకటించాలని, రాష్ట్రంలో విద్యుత్ మీటర్లను పెట్టే ఆలోచన విరమించుకోవాలని, జిల్లాలో రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేసి వాటికి తక్షణం డబ్బులు చెల్లించాలని, కోనసీమలో ముంపు సమస్యలు పరిష్కారం చేయాలని డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చాలని, కౌలురైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి బ్యాంకు రుణాలు ఇవ్వాలని, కూనవరం స్లైట్ కట్టు వద్ద స్లూయిజ్ లు ఏర్పాటు చేయాలని, కాలం చెల్లిన స్లూయిజులు అన్నింటిని తొలగించి కొత్త స్లూయిజ్లు ఏర్పాటు చేయాలని, రైతుల పొలాల్లో గుర్రపు డెక్క కలుపు తొలగించేందుకు ప్రభుత్వం రైతులకు ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా సి 2o 50 శాతం ఫార్ములాను ఉపయోగించి రైతులకు కనీస మద్దతు ధర గ్యారంటీ చేసేందుకు చట్టం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధరపై నియమించిన కమిటీ, దాని ఎజెండా రైతుల డిమాండ్లకు విరుద్ధంగా ఉన్నాయనీ అందువల్ల ఈ కమిటీని రద్దు చేసి కొత్త కమిటీని నియమించాలి డిమాండ్ చేశారు. రైతు, కౌలురైతుల రుణాలన్నిటినీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు వ్యవసాయోద్యమం సందర్భంగా బిజెపి పాలిత రాష్ట్రాల్లోనూ, ఇతర రాష్ట్రాల్లోనూ రైతులపై పెట్టిన తప్పుడు కేసులను తక్షణం ఉపసంహరించాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పచ్చిమాల వసంతకుమార్, వేగిరాజు వెంకట్రావు, రాయుడు రమణ, సుగ్గు ప్రసాద్, కుడిపూడా శ్రీనివాస్, రైతుసంఘం ఉపాధ్యక్షులు జంపన ప్రసాదరావు రైతుసంఘం నాయకులు చెల్లిబోయిన తాతారావు, గోపాలకృష్ణ, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యాదర్శి సఖిలే సూర్యనారాయణ, బుంగ సత్యనారాయణ, ఆకుల లక్ష్మణరావు, పోలిశెట్టి భాస్కరరావు, చిక్కం పెద్దబ్బులు, విత్తనాల రాంబాబు, దీపాటి గంగాజలం, ఆకన్న నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న రైతు సంఘం నాయకులు

ట్రాక్టర్లతో ర్యాలీగా వస్తున్న రైతులు, ప్రజా సంఘాల నాయకులు

ప్రారంభిస్తున్న మంత్రి విశ్వరూప్

కరవాకలో ఆర్చ్ ప్రారంభం

ప్రజాశక్తి-ఐ.పోలవరం

గుత్తినదీవి గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న కరవాకులంక గ్రామంలో పుట్టి, ఉద్యోగం చేస్తున్న వారందరూ కలసి సమకూర్చిన రూ 2.50లక్షలతో నిర్మించిన ఆర్చిని మంత్రి పినిపే విశ్వరూప్ తో గురువారం ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఉన్న గౌతమ బుద్ధుని విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముమ్మిడివరం ఎమ్‌ఎల్‌ఎ పొన్నాడ వెంకటసతీష్ కుమార్, ఎంపిపి మోర్త రాణి మిరియం జ్యోతి, జెడ్‌పిటిసి సభ్యులు ముదునూరి సతీష్ రాజు, ములపర్తి శ్రీనుబాబు, వాకపల్లి శాస్త్రి, బోమిడి వెంకటేశ్వరరావు, బుసి సత్యనారాయణ, కాటే గణపతిరావు, ఎలిపే అనిల్, కాటే సింహాద్రి పాల్గొన్నారు.

ఉత్తమ సేవా పురస్కారాల అందజేత

ప్రజాశక్తి-యంత్రాంగం

అమలాపురంలో జరిగిన గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుగాను పలువురు ఉద్యోగులకు, పలువురు ప్రజాప్రతినిధులకు జిల్లా ఉత్తమ సేవా పురసార్కాలను గురువారం అమలాపురం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసమీ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, అమలాపురం ఎంపీ చింతా అనురాధ అందజేశారు.

అమలాపురం జిల్లా రెవెన్యూ అధికారి సత్తిబాబు, అమలాపురం ఆర్‌డిఒ వసంతరాయుడు, జిల్లా రవాణా శాఖ అధికారి అశోక్ ప్రతాప్, అమలాపురం మున్సిపాలిటీ పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ నందు శానిటేషన్, ఇన్‌విరాన్‌మెంట్ సెక్రెటరీ బండి వీరన్న తదితరులకు ఉత్తమ సేవా పురస్కారాలు అందజేశారు. **ఆలమూరు** మండలంలోని పెనికేరు వేణుగోపాలస్వామి దేవస్థానం ఆలయ ఇఒ ఎంఎస్‌ఆర్.కృష్ణ జిల్లా ఉత్తమ సేవా పురస్కారాన్ని ఎంపీ చింతా అనురాధ, జిల్లా కలెక్టర్ హిమన్ష్ శుక్లా చేతులమీదుగా స్వీకరించారు. **మండపేట** మున్సిపల్ మేనేజర్ తాతపూడి కనకరాజుకు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. అవార్డు గ్రహీతకు ఛైర్ పర్సన్ ప్రతివాడు నూక దుర్గా రాణి, కౌన్సిల్ సభ్యులు చిట్టూరి సతీష్, మొండి భవాని మురళి, కమిషనర్ టి.రామ్ కుమార్, డిఇ సత్యనారాయణ తదితరులు అభినందించారు. ఏడిద గ్రామ సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ సర్పంచ్ అవార్డును అందుకున్నారు. ఆశీర్వాదానికి ఎమ్‌ఎల్‌సి తోట త్రిమూర్తులు, ఎంపిపి ఉండమట్ల శ్రీనివాస్ వాసు, జెడ్‌పిటిసి సభ్యురాలు కురుపుడి భవాని రాంబాబు తదితరులు అభినందనలు తెలిపారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు విద్యుత్ శాఖలోని రామచంద్రపురం డివిజన్ పరిధిలోని మండపేట సెక్షన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ గోలి తిరుమలరావు ఉత్తమ సేవా అవార్డును గురువారం అందుకున్నారు. అవార్డు గ్రహీతకు రామచంద్రపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దాట్ల శ్రీధర్ వర్మ, విద్యుత్ శాఖ ఉద్యోగులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. **అమలాపురం రూరల్** జిల్లా ఉత్తమ సర్పంచ్‌గా కామనగరువు గ్రామ సర్పంచ్ నక్కా అరుణ కుమారికి ప్రశంసాపత్రం, విధి నిర్వహణలో సేవలకు అమలాపురం ఎఫ్‌డిఒ సిహెచ్.గోపాలకృష్ణ ప్రశంసాపత్రాన్ని కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. **కపిలేశ్వరపురం** పడమర కండ్రిక గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న గ్రామ కార్యదర్శి ఐ.నాగార్జునకు జిల్లా ఉత్తమ సేవా పరిష్కారం అందుకున్నారు. ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు. **మామిడికుదురు** నగరం ఎస్ఐ జానీ భాషా కు ఉత్తమ సేవా పురస్కారం, పిసి 3508 పి.అరుణ ప్రశంసాపత్రాలను కలెక్టర్ హిమాన్స్ శుక్లా చేతుల మీదుగా అందుకున్నారు. వీరిని ప్రజాప్రతినిధులు, స్టేషన్ సిబ్బంది అభినందించారు. **అంబాజీపేట** విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు అంబాజీపేట ఎస్ఐ ఎ.చైతన్య కుమార్ జిల్లా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐకు సిఐ ప్రశాంత్ కుమార్, ఎంపిపి డి.వెంకటేశ్వరరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి తదితరులు అభినందనలు తెలిపారు. **రామచంద్రపురం** రామచంద్రాపురం తహశీల్దార్ తేజేశ్వరరావు, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ బి.వీరభద్రుడు, మున్సిపల్ కార్యాలయం నుంచి డిఇఇ డి.దుర్గాప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎన్.డేవిడ్ రాజు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కొప్పిశెట్టి సూర్యారావు, అకౌంటెంట్ సత్యనారాయణమూర్తి, సిఇఒ మహాలక్ష్మి, డిఇఒ రామోజీరావు, అహమ్మద్ జానీ, సాయిరాం, పౌల్ రాజు, బెందియమ్మ, ఉపాధ్యాయులు గిరిజాల వెంకట సుబ్రహ్మణ్యం అవార్డులో అందుకున్నారు. కె.గంగవరం మండలంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు ముద్రగడ సత్యనారాయణమూర్తి(చంటి) మండల ప్రత్యేక అధికారి జయ రామలక్ష్మి, ఇఒపిఆర్‌డి నాగేంద్ర, గ్రామ వ్యవసాయ సహాయకులు మంజు ప్రవల్లిక ఉన్నారు . **రామచంద్రపురం** ద్రాక్షారామ భీమేశ్వర స్వామి దేవస్థానం ఇఒ పిటివివి.సత్యనారాయణ మూర్తి (తారకేశ్వరరావు) కు ఉత్తమ సేవా పురస్కారం దక్కింది. ఆయనను ఆలయ సిబ్బంది సూపరింటెండెంట్ జొన్నాడ భీమశంకరం, అకౌంటెంట్ వాడ్రేవు వీరభద్రరావు, గట్టి సారది తదితరులు అభినందించారు. **మామిడికుదురు(పి.గన్నవరం)** పి.గన్నవరం ఎస్ఐ పి.గంగాభవాని కి ఉత్తమ సేవా పురస్కారం లభించి ఈ సందర్భంగా సిఐ ప్రశాంత్ కుమార్, ఎంపిపి అంబటి భూలక్ష్మి తదితరులు అభినందనలు తెలియజేశారు. **ఉప్పలగుప్తం** ఉప్పలగుప్తం ఫీల్డ్ అసిస్టెంట్ కడిమి అరుణకుమారికి ఉత్తమ సేవా పురస్కారం లభించింది. తహశీల్దార్ కార్యాలయంలో సబార్డినేట్ గా పనిచేస్తున్న ఇ.నాగ సత్యనారాయణ(సత్తిబాబు) కు ఉత్తమ పురస్కారం లభించింది. ఈ సందర్భంగా తహశీల్దార్ జె.వెంకటేశ్వరి తదితరులు సత్తిబాబును అభినందిదంచారు.

భీమేశ్వరస్వామి ఆలయ ఇఒ తారకేశ్వరరావుకు అవార్డిస్తున్న కలెక్టర్,ఎంపీ

తేజేశ్వరరావు,తహశీల్దార్‌రామచంద్రపురం

చంటి, నాయకులు, కె.గంగవరం

ఎస్ఐ గంగాభవాని, పి.గన్నవరం

ఎస్ఐ చైతన్య కుమార్,అంబాజీపేట

ఎస్ఐ జానీ బాషా,నగరం

అరుణకుమారి, ఉప్పలగుప్తం

బండి వీరన్న, అమలాపురం

కార్యదర్శి నాగార్జున(పడమర కండ్రిక)

కృష్ణ, ఇఒ. పెనికేరు

ఎఫ్‌డిఒ సిహెచ్.గోపాలకృష్ణ,అమలాపురం

కనకరాజు(మండపేట)


తిరుమలరావు (మండపేట)

ఏడిద సర్పంచ్, ఆశీర్వాదం

అరుణకుమారి,కామనగరువుసర్పంచ్

కార్టూ'నిజం'

పాదయాత్రకు అనుమతిచ్చారు సార్.. కాకపోతే ఈ షరతులన్నింటికీ... లోబడి చేయాల్ట..!!!

స్కాలర్స్ అందిస్తున్న లక్ష్మీనారాయణ

విద్యార్థినులకు స్కాలర్‌షిప్స్ అందజేత

ప్రజాశక్తి-సామర్లకోట

స్థానిక యార్లగడ్డ అక్కిరాజు మున్సిపల్ హైస్కూల్లో ప్రతిభ కనబరిచిన ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థినులకు గురువారం కెనరా బ్యాంక్ ఆధ్వర్యాన స్కాలర్‌షిప్స్ అందజేశారు. నాగళ్ళ కావ్య, సీలి కస్తూరి, గుండువు అలేఖ్య, చెవిటి సింధూజ, పొట్నూరి లావణ్యకు ఒక్కొక్కరికీ రూ.5 వేల చొప్పున ఉపకార వేతనాలను మున్సిపల్ కౌన్సిలర్ ఆవాల లక్ష్మీనారాయణ ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బ్యాంకు సేవలను అభినందించారు.

చంద్రశేఖర్‌ను సన్మానిస్తున్న కలెక్టర్, ఎస్‌పి

పద్మశ్రీ చంద్రశేఖర్‌కు ఘన సత్కారం

ప్రజాశక్తి-కాకినాడ

ప్రముఖ సామాజిక సేవా ప్రతినిధి సంకురాత్రి చంద్రశేఖర్‌కు కేంద్రప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించిన నేపథ్యంలో గురువారం గణతంత్ర దినోత్సవాలలో ఆయనను కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, ఎస్‌పి ఎం.రవీంద్రనాథ్‌బాబు ఘనంగా సత్కరించారు. ఎంపీ వంగా గీత, ఎంఎల్‌ఎ ద్వారంపూడి చంద్రశేఖర రెడ్డి, కురసాల కన్నబాబు తదితరులు చంద్రశేఖర్‌ను ఘనంగా సన్మానించారు.

శంకుస్థాపన చేస్తున్న వైస్ చైర్మన్ సాయి ప్రసాద్

రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక 13వ వార్డు పరిధిలో సుధా కాలనీలోని రూ.10 లక్షలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు గురువారం మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇ ఆదినారాయణరావు, కౌన్సిలర్ కొట్టి పవన్ కిషోర్, అమ్మిరాజు, కొట్టి సుధాకర్ పాల్గొన్నారు.

విద్యతోనే అభివృద్ధి

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం


అంబేద్కర్ విగ్రహాన్నిఆవిష్కరించిన మంత్రి విశ్వరూప్

విద్యతోనే అభివృద్ధి సాధ్యమన్న అంబేద్కర్ ఆలోచన విధానంతో ప్రతి ఒక్కరూ విద్యావంతులై ఉన్నతులుగా ఎదగాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. సరిపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ గెడ్డం స్వరూపరాణి సురేష్ బాబు దంపతులు నెలకొల్పిన అంబేద్కర్ విగ్రహాన్ని గురువారం మంత్రి విశ్వరూప్ ఆవిష్కరించారు. అనంతరం సీనియర్ దళిత నాయకుడు ఇసుకపట్ల రఘుబాబు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి విశ్వరూప్ మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్, దళిత నాయకులను సురేష్ బాబును గ్రామస్తులు ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. సేవా కార్యక్రమాలు, దళితుల సమస్యలపై కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న మాతా రమాబాయి మహిళా సంఘం అధ్యక్షురాలు పి.రజిని, సంఘ సభ్యులకు మంత్రి విశ్వరూప్ చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు గెడ్డం సంపదరావు, గోపవరం సర్పంచ్ కుంచే బుల్లియ్య, ఎంపిటిసి సభ్యులు కొంకి ఏడుకొండలు, మాజీ ఎంపిటిసి సభ్యులు కోరుకొండ మంగాయమ్మ, బడుగు మేరీ కుమారి, దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'వూటుకూరి'కి మంత్రి విశ్వరూప్ పరామర్శ

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

సతీ వియోగం తో బాధపడుతున్న అమలాపురం మండలం మాజీ అధ్యక్షుడు వూటుకూరి సుబ్రహ్మణ్య స్వామిని గురువారం రాష్ట్ర మంత్రి పినిపే విశ్వరూప్ బండారులంకలో ఆయన స్వగృహంలో పరామర్శించారు. వూటుకూరి ధనలక్ష్మి మతదేహానికి పుష్పమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మంత్రి వెంట వైసిపి నాయకులు చెల్లుబోయి శ్రీనివాస్, దొమ్మేటి రాము, కుడిపూడి భరత్, మట్టపర్తి నాగేంద్ర, స్థానిక నాయకులు సరేళ్ల రామకష్ణ, కామిశెట్టి శ్రీనివాస్, అంకం పెదరాజు తదితరులు ఉన్నారు. వూటుకూరి కుటుంబ సభ్యులకు వారంతా ప్రగాఢ సంతాపం తెలిపారు.

'పిఎంశ్రీ'కు తాపేశ్వరం ఉన్నత పాఠశాల ఎంపిక

ప్రజాశక్తి-మండపేట

ఉపాధ్యాయులను సత్కరిస్తున్న మల్లిబాబు

తాపేశ్వరంలో పోలిశెట్టి సత్తిరాజు శ్రీమతి భూషణం జిల్లా ఉన్నత పాఠశాల పియమ్‌శ్రీ (ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా)కు ఎంపికైనట్లు విద్య దాత పోలిశెట్టి మల్లిబాబు అన్నారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామచంద్రపురం డివిజన్ పరిధిలో సిబిఎస్ఇకి ఎంపికైన ఏకైక పాఠశాల తమదేనన్నారు. ఇప్పుడు పియమ్‌శ్రీకి ఎంపి కావడం తమకు గర్వకారంగా ఉందన్నారు. పాఠశాల అభివద్ధి చెందడంతో పాటు విద్యా ప్రమాణాలు మరింతగా మెరుగవుతాయన్నారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఈ కేంద్ర ప్రభుత్వ స్కీం లో ఐదు సంవత్సరాలు పాటు రూ.70 లక్షలను వెచ్చించి 21వ శతాబ్దపు ప్రమాణాలకు అనుకూలంగా పాఠశాలను తీర్చిదిద్దుతారన్నారు. ఈ సందర్భంగా పాఠశాల పియమ్‌శ్రీకి ఎంపిక రావడంలో సహకరించిన పాఠశాల హెచ్‌ఎం గుణం వీరన్న, సీనియర్ ఉపాధ్యాయులు ఎం.నాగేంద్ర కుమార్, బి.సాయిరాంలను మల్లిబాబు అభినందించి సత్కరించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 94432
కాకినాడ, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99189

రాజ్యాంగ హక్కులను హరించే యత్నం

ప్రజాశక్తి-సామర్లకోట

ప్రతిజ్ఞ చేస్తున్న వివిధ ప్రజా సంఘాల నాయకులు

జిఒ నెంబర్ 1ని రద్దు చేసే వరకు పోరాటం తప్పదని భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం అధ్యక్షులు కరణం ప్రసాదరావు అన్నారు. గురువారం స్థానిక బళ్ల మార్కెట్ సెంటర్ వద్ద డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చి నేటికి 74 ఏళ్ళు పూర్తయిందని, కానీ పేదరికం, పేదలకు కల్పించిన హక్కులను ప్రస్తుత పాలకులు హరించి వేస్తున్నారన్నారు. దీనివల్ల రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందని, దీన్ని కాపాడుకోవడానికి ప్రజానీకం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్రం ప్రధాన కార్యదర్శి బాలం శ్రీనివాస్, అంగన్వాడీ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి.నాగమణి, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వరలక్ష్మి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ప్రకతి ఈశ్వరరావు, రిక్షా సంఘం అధ్యక్ష కార్యదర్శులు ముప్పిడి సత్తిబాబు, కరక మాణిక్యం, డివైఎఫ్ఐ కార్యదర్శి యువరాజు, ఎస్ఎఫ్ఐ కన్వీనర్ బాలం ప్రవీణ్, దువ్వుట్ల సంపూర్ణం కరణం గోవిందరాజు, మహిళా సంఘం నాయకురాలు దుర్గ, దళిత నాయకులు జాన్, సిఐటియు బాలం సత్తిబాబు, దారభాని కృష్ణ, చెవుల సూరిబాబు, పలివెల రాజు, గొర్రిల ఏడుకొండలు, అంగన్‌వాడీ రమణమ్మ, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా వసంత పంచమి వేడుకలు

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడలో విద్యుత్ కాంతులతో సత్సంగ్ శాఖ భవనం

రాధాస్వామి కాకినాడ సత్సంగ్ బ్రాంచ్‌లో వసంత పంచమి వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. సుమారు నెలరోజుల ముందుగానే ఆవరణలో పరిసరాలను పరిశుభ్రం చేయడంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వివిధ రకాల క్రీడాపోటీలు, వక్తత్వ పోటీలు, సత్సంగ సంబంధిత క్విజ్, అంత్యాక్షరిపోటీలు, సాంస్కతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఫుడ్ కోర్ట్‌ను నిర్వహించారు. ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు.

ఆదిత్యలో ఘనంగా వసంత పంచమి

గండేపల్లి సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలోని సరస్వతి దేవి నిలయం నందు మాఘ శుద్ధ పంచమి గురువారం వసంత పంచమి సరస్వతి దేవి జన్మదినోత్సవం సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించినట్లు ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలియజేసారు. సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించబడ్డాయి అని తెలిపారు. ఆదిత్య అధినేతలు డా. నల్లమిల్లి శేషారెడ్డి శ్రీమతి లక్ష్మీరాజ్యం దంపతుల ఆధ్వర్యంలో అక్షరాభ్యాస కార్యక్రమంలో అత్యధికంగా విచ్చేసిన చిన్నారులకు పలకలు పుస్తకాలు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీస్సులు అందజేశారు. ఈ అక్షరాభ్యాసం కార్యక్రమంలో క్యాంపస్ డైరెక్టర్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, ఆదిత్య విద్యాసంస్థల కన్ స్ట్రక్షన్స్ డైరెక్టర్ మేడపాటి భాస్కర చంద్రారెడ్డి పాల్గొన్నారు.

జిఒ 1 రద్దు కోసం ఐక్య పోరాటం

ప్రజాశక్తి-కాకినాడ

జిఒ 1 రద్దు కోసం ఐక్యంగా పోరాడాలని పలువురు అఖిలపక్షాల నాయకులు పిలుపు ఇచ్చారు. ఇంద్రపాలెంలో టిడిపి, సిపిఐ, కాంగ్రెస్, ఆర్‌పిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్‌ఎ వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) మాట్లాడుతూ రాజ్యాంగ హక్కులు ఉల్లంఘిస్తున్నారని, నిర్బంధ పరిపాలన కొనసాగిస్తున్నారని, ప్రజా ఉద్యమాలను అణిచివేసే ధోరణితో ఉన్న వైసిపికి ప్రతిపక్షం అంటే భయం వల్ల జిఒ నెంబర్ వన్ తీసుకొచ్చారని చెప్పారు. ఈ జిఒతో ప్రజా ఉద్యమాలను అణిచివేయలేరని, రాష్ట్రవ్యాప్తంగా ఏ జిల్లాలో లేని ఆంక్షలు ఈ జిల్లాలో అమలు చేస్తున్నారన్నారు. కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపితే కేసులు నమోదు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలియజేసే హక్కు ప్రతి పౌరునికీ ఉందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షుడు నులుకుర్తి వెంకటేశ్వరరావు, ఆర్‌పిఐ నాయకుడు పిట్లా వరప్రసాద్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ, షరీఫ్, టిడిపి నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, కార్పొరేటర్లు తుమ్మల రమేష్, పలివెల రవి, అనంత్ కుమార్, బంగారు సత్యనారాయణ, చింతలపూడి రవి, పిల్లా లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల వెంకటరమణ, తాళ్లూరి రాజు, బిఎస్‌పి నాయకులు అప్పారావు, ఆప్ నాయకులు నరాల శివ, పెద్దిరెడ్డి సత్యనారాయణ, టి.అన్నవరం, బొబ్బిలి శ్రీను పాల్గొన్నారు.

ఆదివాసీల అభివృద్ధికి సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి కాకినాడ రూరల్

కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు

ఆదివాసీల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌సి కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్ నాయక్ అన్నారు. గురువారం కాకినాడ రూరల్ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎంఎస్ఎన్ క్యాంపస్‌లో ఆంధ్ర వనవాసీ కళ్యాణ ఆశ్రమం సహకారంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆదివాసీ, గిరిజన పోరాట వీరుల చరిత్రతో కూడిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం వచ్చి 75 ఏళ పూర్తిచేసుకున్న సందర్భంగా దేశం కోసం స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన ఎందరో మహానుభావుల జీవితాలను స్మరించుకునే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.కమల కుమారి, ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ ఎల్ మధు కుమార్, ప్రొఫెసర్ రమేష్, వనవాసి కళ్యాణ ఆశ్రమం ఉపాధ్యక్షులు ఎన్‌వికె.గుప్తా, హెల్త్ కేర్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సత్యనారాయణ, మాణిక్ రెడ్డి, డిటిడబ్ల్యుఒ ఎ.విజయశాంతి పాల్గొన్నారు.

పంట కాలువలోకి ఉప్పునీరు

బీడు భూములుగా వరి చేలు

ఆందోళన చెందుతున్న రైతులు

ప్రజాశక్తి-అమలాపురం

పంట బోదే లో ప్రవహిస్తున్న ఉప్పునీరు

ఏడాదికి మూడు పంటలు పండే పచ్చని కోనసీమలో ఆక్వా చెరువుల పేరుతో విధ్వంసం జరుగుతోంది. వరి చేలు సాగు చేసే పంట బోదేల్లోకి ఈ ఆక్వా ఉప్పునీరు ప్రవహించడంతో వరి పంటలు సాగు చేయలేక బీడు భూములతో రైతులు లబోదిబో అంటున్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గం అల్లవరం మండలం కొమరగిరిపట్నం నాలుగో నెంబర్ కాలువ సాగు భూముల్లోకి ఉప్పునీరు రావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవట్లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత మూడు సంవత్సరాలుగా తుమ్మలపల్లి నుండి ఉన్న నాలుగో నెంబర్ కాలువకు సాగునీరు రాకపోవడంతో రైతులు ఆందోళన చెంది అధికారులను ఆశ్రయించినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఏ విధంగా చర్యలు తీసుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటి వరకు ఈ భూములో వరి నాట్లు వేసేందుకు వీలులేక బీడు భూము లాగానే ఉండిపోయాయనీ రెవెన్యూ శాఖ అధికారులు, డ్రైనేజీ శాఖ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు వచ్చి స్వయంగా పరిశీలించి మా భూములు సాగునీరు ఏర్పాటుచేసి పంటలు పండించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. **ఉప్పు నీరు.**

ఉత్తరప్రదేశ్ అడిషనల్ డిజిపిని కలిసిన ప్రవీణ్

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

జిల్లాకు వచ్చిన ఉత్తరప్రదేశ్ అడిషనల్ డిజిపి పాల్ సన్, సంజయ్ సింగల్‌ను ఆంధ్రసేవారత్న కరాటం ప్రవీణ్ గురువారం మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాల్ సన్ మాట్లాడుతూ ప్రవీణ్ చేస్తున్న సేవా కార్యక్రమాలును అభినందించారు. కోనసీమ లోని పలు ప్రాంతాలు సందర్శించారు. కార్యక్రమంలో కె.మనోహర్, యాలంగి వరప్రసాద్, కరాటం సూరిబాబు, కరాటం శేషు,కె.రవి,పొలిశెట్టి శ్రీను,కరాటం సురేష్, గుర్రం మహేష్ పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన పార్టీ నాయకులు

ప్రజాశక్తి-రాజోలు

మాజీ సిఎం నారా చంద్రబాబును ఉండవల్లి ఆయన నివాసంలో రాజోలు నియోజకవర్గానికి చెందిన టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్, టిడిపి జోన్-2 మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు లు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై గళం విప్పాలని, కార్యకర్తలకు అండగా నిలవాలని, పార్టీ బలోపేతానికి కషి చేయాలని చంద్రబాబు సూచించినట్లు శ్రీనివాస్ పేర్కొన్నారు.

జి.రాగంపేటలో దొరబాబు పర్యటన

ప్రజాశక్తి - పెద్దాపురం

జి.రాగంపేటలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వము చేయలేని విధంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గవరసాన సూరిబాబు, ఎంపిపి పెంకే సత్యవతి, బండారు వీరబాబు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బహుమతులు పంపిణీ చేస్తున్న ప్రతినిధులు

దాతల సహకారంతో విద్యాభివృద్ధి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

దాతలు ముందుకు వచ్చి సహకరిస్తే ప్రభుత్వ విద్య ఉన్నతికి మరింత తోడ్పాటు అవుతుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. మండలంలోని అచ్చంపేట ఎంపియుపి స్కూల్లో హెచ్‌ఎం నల్లం శ్రీరామచంద్రమూర్తి ఆధ్వర్యంలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పోటీల్లో విజేతలకు దాత డాక్టర్ చలం ఆధ్వర్యంలో సుమారు రూ.10 వేల విలువగల బహుమతులను విద్యార్థులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరంరెడ్డి చినబాబు, ఉప సర్పంచ్ బావిశెట్టి విష్ణు, మాజీ సర్పంచ్ సలాది రమేష్, సొసైటీ అధ్యక్షుడు వీరంరెడ్డి వెంకయ్య నాని, ఎంపిటిసి వింటి కృష్ణ, ఏడుకొండలు, వీరంరెడ్డి రాజు, ఆయుర్వేద ఆసపత్రి డాక్టర్ ఆలీ, చైర్మన్ నక్కా లక్ష్మణ రావు, నల్లం అచ్యుత రామచంద్రమూర్తి, పెద్దిరాజు, మనోహర్, పేర్రాజు పాల్గొన్నారు.

కళావేదిక పై వక్తలు ప్రసంగిస్తున్న సభ్యులు

సమాజ ప్రతిబింబమే నిజమైన కళ

ప్రజాశక్తి - పెద్దాపురం

సమాజాన్ని ప్రతిబింబిస్తూ జనాలను చైతన్యవంతులుగా ఆలోచింపచేసేదే నిజమైన కళని పలువురు అన్నారు. చంద్రమాంపల్లిలో స్నేహ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాటిక పరిషత్ 3వ రోజు నాటికి పోటీలను ప్రముఖ దర్శకులు కెబి.ఆనంద్, ఒంగోలు పరిషత్ అధ్యక్షులు భుజంగరావు గురువారం ప్రారంభించారు. సిరివెన్నెల సీతారామశాస్త్రి కళా ప్రాంగణంలో గొడే సత్యానందం కళా వేదికపై వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ కళా రంగం అనాదిగా సమాజ వికాసానికి దోహదపడుతుందన్నారు. ప్రస్తుత సమాజంలో కళలను, కళాకారులను ప్రోత్సహించేందుకు అందరూ కషి చేయాలన్నారు. ఈ ప్రారంభ సభలో గొందేసి రాజా, ఇంధన బ్రహ్మానందం, దేవాడ పాపేశ్వరరావు, మంతెన సత్తిబాబు, మానేపల్లి రవీంద్ర, కేదారి నాగు, సత్యానందం, వెన్నా పండు, మాగాపు నాగేశ్వరరావు, నూకలమంతి నానాజీ, కంటిబోయిన ప్రసాద్, పాలాని సత్తిబాబు, జ్యోతుల దొరబాబు, కురుమళ్ల శ్రీనివాస్, సమ్మెట గంగాధర్, కర్రి స్వామి పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

మండలంలోని మాధవపట్నంలో గురువారం పలు అభివృద్ధి పనులకు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరు దొరబాబు శంకుస్థాపన చేశారు. సుమారు రూ.40 లక్షల వ్యయంతో చేపట్టనున్న పనులకు ఆయన శంకుస్థాపన నిర్వహించారు. తొలుత ఆయనకు మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపిపి మేడిశెట్టి వీరభద్రం ఆధ్వర్యంలో మహిళలు స్వాగతం పలికారు. అనంతరం దొరబాబు గ్రామంలో బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులకు, ఎస్‌సి కాలనీలో రూ.35 లక్షల వ్యయంతో నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు, బొందిల పేటలో పార్క్ పనులకు, జమునానగర్ శ్మశానం రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ మేడిశెట్టి సుగుణమ్మ, ఎంపిటిసిలు గుత్తుల కష్ణార్జునరావు, దుర్గాదేవి, బుజ్జి, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ డైరెక్టర్ తోట సత్తిబాబు, కె.ప్రసాద్, ఆచారి, గ్రామ కార్యదర్శి నాగఫణి బాబు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగ్స్, బుక్స్ పంపిణీ

ప్రజాశక్తి-కాకినాడ

బ్యాగ్స్, బుక్స్ అందజేస్తున్నదృశ్యం

మెయిన్ రోడ్డులోని సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులకు, రమణయ్యపేటలోని ఎంపిపి స్కూల్ విద్యార్థులకు జై వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గురువారం బ్యాగ్స్, బుక్స్ పెన్సిల్ కిట్స్, ఫస్ట్ ఎయిడ్ కిట్స్‌ను పంపిణీ చేశారు. తొలుత క్లబ్ ప్రెసిడెంట్ కెవిఆర్ మూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ గ్రంధి వెంకటేష్, కోశాధికారి గ్రంధి నాగేశ్వరావు, జిల్లా ఇన్చార్జ్ ఫర్ సర్వీసెస్ చిట్టూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ కు మద్దతుగా పాదయాత్ర...

ప్రజాశక్తి - తాళ్లపూడి

టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో నిర్వహిస్తున్న పాదయాత్ర దిగ్విజయంగా జరగాలని కోరుకుంటూ దానికి మద్దతుగా టిడిపి నాయకుడు అల్లూరి విక్రమాదిత్య యువసేన పేరుతో గురువారం తాళ్లపూడి మండలంలో పాదయాత్ర నిర్వహించారు. మండలంలోని అన్నదేవరపేటలో ఈ యాత్రను ప్రారంభించిన అల్లూరి విక్రమాదిత్య మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో పాలనకు చమర గీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపికి అధికారం అందించాలని కోరారు. మండలంలోని అన్నదేవరపేట గ్రామం నుండి ప్రక్కిలంక గ్రామంలో గల భక్తాంజనేయ స్వామి ఆలయ వరకూ ఈ యాత్ర సాగింది. ఆంజనేయస్వామి ఆలయంలో 108 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. యాత్రలో కొవ్వూరు, చాగల్లు మండలాలకు చెందిన నాయకులు సూరపనేని చిన్ని, ఆళ్ల హరిబాబు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ యాత్రలో నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామపంచాయతి కార్యాలయం, ఊడిమూడి

పి.గన్నవరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

బహిరంగ వేలం ప్రకటన

రి.క. నెం. 01/2023 తేది: 27-01-2023

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి.గన్నవరం మండలం, ఊడిమూడి గ్రామపంచాయతి పరిధిలో ఉన్న టేకు చెట్లను జిల్లా అటవీ శాఖ అధికారి వారి ఉత్తర్వుల ననుసరించి 03-02-2023వ తేదీన గ్రామ సర్పంచ్ శ్రీ నూకపెయ్యి ప్రసన్నకుమార్ గారి అధ్యక్షతన జరుగు బహిరంగ వేలంలో పాల్గొను పాటదారులు ఈ దిగువ ఉదహరించబడిన ధరావత్తులను ముందుగా చెల్లించి, సాల్వెన్సీ సర్టిఫికెట్ సమర్పించి వేలంలో పాల్గొనవలెను.

సంఖ్య	ధరావత్తు	సాల్వెన్సీ సర్టిఫికెట్ విలువ
6 టేకుచెట్లు	21,000/-	3,00,000/-

మరిన్ని వివరాలకు గ్రామపంచాయతి కార్యాలయపు పనివేళలలో సంప్రదించగలరు.

శ్రీ నూకపెయ్యి ప్రసన్నకుమార్
సర్పంచ్
గ్రామపంచాయతి, ఊడిమూడి

సం/- వాడపల్లి రాణి
పంచాయతి కార్యదర్శి
గ్రామపంచాయతి, ఊడిమూడి

నేరాలు ఘోరాలు

రెండుచోట్ల ఇద్దరి ఆత్మహత్య

ప్రజాశక్తి-ఐ.పోలవరం, రామచంద్రపురం

ఒక వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య కు పాల్పడిన సంఘటన గురువారం కొమరగిరి గ్రామ పంచాయతీలు పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇవి.. పాతఇంజరం-పాపాయి చెరువు గ్రామానికి చెందిన కాశి శ్రీనివాసరావు కొమరగిరి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న రొయ్యలు చెరువు వద్ద కాపలాగా పని చేస్తున్నాడు. ఇతను భార్య గల్ఫ్ కు వెళ్లి సంవత్సరమైంది. భార్యా భర్త కలహాలవల్ల మనస్తాపన చెంది అక్కడ ఉన్న పూరిపాకలో సీలింగ్ ఫ్యాన్‌కు శ్రీనివాసరావు ఉరివేసుకున్నాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ ఘటనపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ సిహెచ్ రాజేష్ తెలిపారు. శవపంచనామా కోసం ముమ్మిడివరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రామచంద్రపురం : కె.గంగవరం మండలంలోని సత్యవాడ గ్రామ శివారు కండ్రికకు చెందిన పల్నాటి రాంబాబు గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. బుధవారం రాత్రి ఇంటి నుండి వెళ్లిపోయిన రాంబాబు గురువారం గోదావరిలో సుందరపల్లి వద్ద శవమై కనిపించాడు. గోదావరి వద్ద బైకు, ఫోన్ లభించాయి.. కె.గంగవరం ఎస్ఐ చిరంజీవి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పీపుల్స్ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభం

ప్రజాశక్తి-కరప

వేములవాడలో పీపుల్స్ సేవ్, సర్వ్, హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్‌ను కాకినాడ రూరల్ ఎంఎల్‌ఎ కురసాల కన్నబాబు గురువారం ప్రారంభించారు. గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకుని ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ పాట్నీడి ప్రకాష్, మేనేజింగ్ డైరెక్టర్ పాలవేణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ కన్నబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి పేద ప్రజలకు చేదోడుగా ఉండాలన్నారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మహిళలకు జెడ్‌పిటిసి యాళ్ల సుబ్బారావు, ఎంపిపి పెంకే శ్రీలక్ష్మి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బండే తాతాజీ, గ్రామ సర్పంచ్ కె.మంగాదేవి భీమశంకర్, చింతా ఈశ్వరరావు, నక్కా సత్తిబాబు, రవికుమార్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. 23/22, O.S. 210/17

బిట్వీన్:
రాయుడు వీర వెంకట సత్యనారాయణ -డి. హెచ్. ఆర్/వాది
మరియు
గొర్రెల మంగబాబు, S/o. వెంకటరమణ, D.No. 6-1-121/B, మిరపకాయల వీధి, పిఠాపురం. -జె.డి. ఆర్/ప్రతివాది

పై నెంబరు ఇ.పి.లో మీకు నోటీసు పంపిననూ ఆ నోటీసు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకముగా కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది. 08-02-2023వ తేదీకి పేపరు ప్రకటన ద్వారా వాయిదా వేసియున్నారు. కావున సదరు వాయిదాకు **ది. 08-02-2023వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎ.వి.కోటేశ్వరరావు, అడ్వకేట్
పిఠాపురం, సెల్: 9866189838

దావా సమను

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 183/2022

Between:
కోనాల శక్తి రాజారెడ్డి -వాది
AND
సత్తి సోమిరెడ్డి -ప్రతివాది
To:
సత్తి సోమిరెడ్డి, S/o. సత్యనారాయణరెడ్డి, 65 సం॥లు, వ్యాపారం, డోర్ నెం. 3-96, కొమరిపాలెం, బిక్కవోలు మండలం, అనపర్తి JCJC. -ప్రతివాది

పై నెంబరు దావా గ్రంధమునకు సంబంధించి ప్రతివాది యొక్క అప్పియరెన్స్ నిమిత్తం **దివి. 23-2-2023** వాయిదాగా అయి ఉన్నది. కాబట్టి మీరు ఆరోజు **ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గానీ శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ సంజాయిషీ దాఖలు చేసుకోవలెను. లేని ఎడల మీకు పరోక్షముగా తీర్మానింపబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేది: 23-2-2023

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)

టి.వి.నారాయణరెడ్డి
ఎస్.ఎస్.సుబ్రహ్మణ్యం
వాది తరపు అడ్వకేట్స్
అనపర్తి, సెల్: 9849484239